క్లుప్తంగా

జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో జూనియర్ కళాశాల విద్యార్థులు



పోటీలకు హాజరు కానున్న విద్యార్థులు

డుంబ్రిగుడ: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థునులు బుధవారం నుంచి అనకాపల్లిలో జరగనున్న జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అన్నారు. అనకాపల్లి ఏఎంఎల్ కళాశాల గ్రౌండ్స్ వద్ద జరిగే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. వార్డెన్ రవికుమార్ ఎంతో సహాయ సహకారం అందిస్తున్నట్టు తెలిపారు. పోటీల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.

చట్ట ప్రకారంగానే చంద్రబాబు అరెస్టు

చింతపల్లి: స్థానిక కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య స్పందించారు. అక్రమాలకు పాల్పడితే అరెస్టులు చేయకపోతే వీధుల్లో ఊరేగిస్తారా అని ఆయన ప్రశ్నించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆయన అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతోనే పక్కా ఆధారాలతో అరెస్ట్ చేశారన్నారు. టీడీపీ నేతలు ఎన్ని నిరసనలు చేసినా ప్రజలు స్పందించడం లేదన్నారు. రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి జల్లి సుధాకర్, అరుకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శి పాంగి గణబాబు, సీనియర్ నాయకులు వనగల గణబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలి



క్రీడామైదానంలో గడ్డి మందు పిచికారీ చేస్తున్న యువసేన యువకులు

గంగవరం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విశాలమైన క్రీడా మైదానం అధ్వానంగా మారుతోందని దీని అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని గంగవరం యువసేన యువకులు, క్రీడాకారులు విజ్ఞప్తి చేస్తున్నారు. క్రీడా మైదానం అంతా పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగిపోయి చాలా అధ్వాన స్థితిలో ఉన్న క్రీడా మైదానాన్ని బుధవారం యువసేన యువకులు, క్రికెట్ క్రీడాకారులు సొంత ఖర్చులతో గడ్డి మందు పిచికారీ చేసి శ్రమదానంతో క్లియర్ చేశారు. పెరిగిపోయిన తుప్పలను తొలగించారు. యువసేన యువకులను అభినందించారు.

దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న దాత కృష్ణకుమారి

డుంబ్రిగుడ: ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం ప్రసవం జరిగిన చిన్నారులకు దుస్తులు, సబ్బులు, ఇతరాత్రా సామగ్రిని మానవ హక్కుల నేర నిరోధక సంఘం అధ్యక్షురాలు కె.కృష్ణకుమారి అందజేశారు. వైద్యాధికారి రాంబాబు, సిబ్బంది సోరీ, దీన పాల్గొన్నారు.

ఆధార్ నమోదుపై సర్వే



మాట్లాడుతున్న ఎంపీడీవో సీతయ్య

కొయ్యూరు: ఆధార్ నమోదు సర్వే కార్యక్రమంపై వీఆర్‌పీలు, ఈసీలతో ఎంపీడీవో లాలం సీతయ్య బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు నిర్వహించిన సర్వేలో 1156 మందికి ఆధార్‌కార్డులు లేనట్టుగా గుర్తించామన్నారు. వారికి త్వరలో ఆధార్‌కార్డులు మంజూరు చేస్తామనానరు. కలెక్టర్ ఆదేశాల ద్వారా జనన, మరణ ధ్రువపత్రాలు లేని 4054 మందికి పత్రాలు ఇస్తారన్నారు. ఉపాధి వేతనదారులకు ఆధార్ లింకుతో పాటు ఎన్‌పీసీఐ అనుసంధానం చేయాలన్నారు. తొలగించిన జాబ్‌కార్డుల వివరాలు తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మొక్కల పెంపకంపై చర్చించారు. ఏపీవోలు రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోతాదుకు మించితే అనర్థమే

- పరిమితికి మించి రసాయనాలు వినియోగిస్తే నష్టం
- రక్షణ పరికరాలు లేకుండా పిచికారీ చేస్తే రైతులకు ప్రమాదం
- మండల వ్యవసాధికారి సూచనలు



పొలాలకు పిచికారీ చేస్తున్న రైతు

అనంతగిరి: వ్యవసాయంలోని పురుగు మందును వినియోగం బాగా పెరిగిపోతుంది. విత్తనాలు చల్లడం మొదలు పురుగు మందుల పిచికారీ వరకు రైతులు సరైన అవగాహన ఉండడం లేదు. దీంతో కొంతమంది రైతులు పురుగు మందు, రసాయన ఎరువులను మోతాదుకు వినియోగిస్తున్నారు. ఫలితం పంటల దిగుబడిపై ప్రభావం చూపుతుంది. చేనులోని కలుపుమొక్కల నివారణకు విత్తనాలను వేసిన వెంటనే పురుగు మందును పిచికారీ చేస్తున్నారు. ప్రసుత్త కాలంలోని పురుగుమందు వినియోగం పెరగడంతో లభాం కష్టం నష్టం ఎక్కువగా జరుగుతుంది. భూసార తగ్గడంతో పాటుగా భూమిలో ఉన్న మేలు చేసే వానపాములు వంటి జీవులు చనిపోతున్నాయి. పిచికారీ చేసే సమయంలోని రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- పురుగుమందు పిచికారీ చేసే సమయంలోని రైతులు, కూలీలు సిగరెట్లు, బీడీలు, చుట్టలు తాగకూడదు.
- కళ్లు, నోరు, ముక్కు, ముఖాన్ని శుభ్రం చేసుకోకుండా చేతులతో రుద్దరాదు.
- భోజనం చేసే సమయంలోని చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.
- పిచికారీ చేసే సమయంలోని శరీరం కన్పించకుండా దుస్తువులు ధరించాలి.
- వాడిన పురుగుమందు డబ్బాలను దూరంగా ఉంచాలి.
- క్రిమిసంహారక మందులను ఉదయం, సాయింత్రం వేళల్లో మాత్రమే పిచికారీ చేయాలి.

జాగ్రత్తలు తప్పనిసరి

రైతులు క్రిమిసంహారక మందులు పిచికారీ చేసే సమయంలోని తగు జాగ్రత్తలు పాటించాలి.చేతులు గ్లౌజులు, ముఖానికి మాస్కులు లేకుండా స్ప్రెయింగ్ చేయరాదు. పంటలపై సరైన మోతాదులోని క్రిమిసంహారక మందులను వినియోగించాలి.లేకుంటే పంటలు దెబ్బతినే ప్రమాదం ఉంది. – **ఉమామహేశ్వరీ,** ఏవో, అనంతగిరి

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన



రాజవొమ్మంగిలో మాట్లాడుతున్న ఎంపీడీవో యాదగిరీశ్వరరావు

అరకులోయ రూరల్: మండలంలోని యండపల్లివలస సచివాలయంలో పద్మాపురం పంచాయతీ సచివాలయం-1, 2 పరిధిలో గ్రామ వలంటీర్లు, పంచాయతీ వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు గ్రామ వార్డు, సచివాలయ శిక్షణ అధికారులు సంతోష, రవికుమార్‌లు బుధవారం అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందరికీ పూర్తి స్థాయిలో సేవలు అందలన్నారు. ఇంటింటికి తిరిగి ఆరోగ్య సమస్యలుంటే వాటి పరిష్కారానికి సమిష్టిగా పనిచేయలన్నారు. రోగ లక్షణాలు ఉన్న వారిని సమీప ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు పొందేవి ధంగా చూడాలన్నారు, సర్పంచ్ సుస్మిత, సచివాలయం కన్వీనర్ యాసీన్, ఏఎన్ఎం పాపయమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో ఎంపీడీఓ ఎల్. యాదగిరీశ్వర్రావు స్థానిక వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందికి జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 3వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మండల పరిధిలోని అన్ని సచివాలయాల్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జాబితాను అనుసరించి అవసరమైన వారికి మెరుగైన చికిత్స అందజేసేందుకు సచివాలయాలకు సమీపాన ప్రత్యేక వైద్య శిబిరాల ఏర్పాటు జరుగుతోందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసి విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, వైస్ ఎంపీపీ చప్పా చంద్రరాణి, సీడీపీవో దేవమణి, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఏకలవ్యలో స్వచ్ఛత పక్వాడా

గూడెంకొత్తవీధి: స్వచ్ఛత పక్వాడా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. స్వచ్ఛత పక్వాడ వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. దీంతో పాటు గ్రామాల్లో వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమణరావు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు.

ప్రభుత్వ నిర్ణయంపై కాంట్రాక్ట్ ఉద్యోగుల హర్షం

ఎటపాక: కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వం చేసిన తీర్మాణం పట్ల ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సత్తిబాబు బుదవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రతి ఫలం అందించారన్నారు. ప్రభుత్వానికి కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలు రుణపడి ఉంటాయని తెలిపారు.

వై.రామవరం: కాంట్రాక్టు లెక్షరర్ల సర్వీసులు క్రమబద్ధీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమో దించడంపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని హామీను నెరవేర్చి రెగ్యులర్ చేసిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని వారు ఆనందోత్సాహంతో మిఠాయిలు పంచారు. జీవితాంతం తమ కుటుంబాలు జగనన్నకు రుణపడి ఉంటాయన్నారు. కాంట్రాక్టు లెక్షరర్ల సంఘం రాష్ట్ర నాయకులు జి.మాణిక్యం, పి.చంద్రశేఖర్, కె.దొరబాబు, జి.పాపారావు, ఎం.త్రినేత్రకుమారి, కె.శివయ్య, ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్య పరిష్కరించాలి

అరకులోయ రూరల్: సుంకరమెట్ట పంచాయతీ బంగ్లావలసకు చెందిన చిట్టిబాబు, శంకరరావులకు చెందిన సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని గ్రామస్తులు కోరారు. వారికి చెందిన భూములను వలస వచ్చిన కార్తీక ప్రసాద్, రంజన్‌దాస్, రాజ్‌కిరణ్‌లకు అధికారులు పట్టాలు ఇచ్చారని ఆరోపించారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, న్యాయం చేయాలని వారు కోరారు. ఈ విషయంపై తహసీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ భూ సమస్య ఇప్పుడే తమ దృష్టికి వచ్చిందని, సర్వే నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అంజిరావు, రాజారావు, గ్రామస్తులు తదితరులున్నారు.

బోయలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దని డిమాండ్

అరకులోయ రూరల్: బోయలను ఎస్టీ జాబితాల్లో చేర్చితే ఉద్యమం మరింత తీవ్ర చేస్తామని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అన్నారు. మండల కేంద్రం వైఎస్సార్ జంక్షన్‌లో బుధవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేసి నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ బోయ వాల్మీకులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ఉన్నారని, వారిని ఎస్టీ జాబితాలో చేర్చితే అర్హులైన గిరిజనులకు అన్యాయం జరుగుతుందన్నారు. తక్షణం విరమించుకోవాలని కోరారు.

సమావేశంలో వెల్లువెత్తిన సమస్యలు



ఎంపీపీ రాఘవ అధ్యక్షతన సర్వసభ్య సమావేశంలో పలు అంశాలు వివరిస్తున్న అధికారులు

అడ్డతీగల: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ బొడ్డపాటి రాఘవ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. కార్యక్రమంలో పలు సమస్యలను సభ్యులు ప్రస్తావించారు. గ్రామాల్లో రోడ్లు నిర్మించాలని, తాగునీటి సమస్యల పరిష్కరించాలని సభ్యులు తెలిపారు. ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటులో భాగంగా తీసుకొచ్చిన పైపులు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయని సోమన్నపాలెం సర్పంచ్ కించు పెద్దబ్బాయి చెప్పారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని పలువురు సభ్యులు కోరారు. లోవోల్టేజీ సమస్య వల్ల తాగునీటి సరఫరా కాక ప్రజలు ఇబ్బంది పడ్తున్నారని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. సమస్యకు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీపీ రాఘవ, జెడ్పీటీసీ మద్దాల వీర్రాజు, ఎంపీడీవో రంగారావు హామీ ఇచ్చారు. వివిధ శాఖల అధికారులు శాఖల పరంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. తహసీల్దార్ తాతారావు, కో-ఆప్షన్ సభ్యుడు షాబుద్దీన్, ఎంపీటీసీలు, పలు ప్రభుత్వ శాఖల తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం



గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఎటపాక: మండలంలోని తోటపల్లి సెక్టార్ పరిధిలోని తోటపల్లి-1 అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం మాసోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరీదేవిపేట పీహెచ్‌సీ డాక్టర్ దేవినాగ్, సూపర్‌వైజర్ నాగలక్ష్మి మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలున్న వివిధ రకాల పోషకాహారాల తయారు చేసి ప్రదర్శించి, వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సర్పంచ్‌లు మోసం దుర్గాలక్ష్మి, పండా కామేశ్వరరావు, ఉప సర్పంచ్ గోళ్ల నరేష్, హెచ్‌వి లక్ష్మి, కార్యకర్తలు సుశీల, కళావతి, పద్మ, ఆదిలక్ష్మి, శైలజ, కృష్ణవేణి, మణమ్మ, ప్రభామణి, సుశీల తదితరులున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కొప్పుకొండలో వంతెన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీపీ రమేష్, నాయకులు



చింతపల్లిలో బోరు పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ బాలయ్య



శరభవరంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ మురళి, జెడ్పీటీసీ సత్యవేణి

కొయ్యూరు: మండలంలోని కొప్పుకొండ- మంగళపాలెం మధ్య రూ.50లక్షలలో నిర్మించనున్న వంతెన నిర్మాణ పనులకు ఎంపీపీ బడుగు రమేష్ బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం రోడ్డు పనులను . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తవీధి నుంచి మంగళపాలెం వెళ్లాలంటే కాలువ దాటాల్సి వచ్చేదని, వర్షాలు కురిసినపుడు ఇబ్బందులుండేవన్నారు. అయితే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి గ్రామంలో పర్యటించినపుడు స్థానికులు సమస్యను విన్నవించారని, దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఆయా పనులకు నిధులు మంజూరు చేయించారన్నారు. వంతెన నిర్మాణానికి నిధులు మంజూరవుడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు, సర్పంచ్‌లు జంపా రాజకుమారి, సోమన్నదొర, కోడా రాజుబాబు,పొట్టిక శ్రీను ఉప సర్పంచ్ గోకిరి భవానీ, మండల కన్వీనర్ బి.సుధాకర్, పార్టీ జిల్లా కార్యదర్శి జి.సత్యనారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఆర్. మునిలినాయుడు, డౌనూరు ఎంపీటీసీ బి.అప్పారావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎన్.సూరిబాబు, జేఈ రామకృష్ణ, సచివాలయ ఇంజినీరింగ్ సహాయకుడు సోమరాజు పాల్గొన్నారు.అనంతరం వారు చిట్టింపాడు గ్రామంలో పర్యటించి, జెడ్పీటీసీ వారా నూకరాజును పరామర్శించారు.ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.

చింతపల్లి రూరల్: మండలంలో ఐటీఐ కళాశాల వద్ద ఎంపీ నిధులతో బోర్‌వెల్ నిర్మాణానికి బుధవారం జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ కళాశాలలో తాగునీటి సమస్యపై ప్రిన్సిపాల్ తెలియజేయగా, సమస్యను అరకు ఎంపీ గొడ్డేటి మాధవి దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించి నిధులు మంజూరు చేశారన్నారు. మండలంలో తాగునీటి సమస్య ఉన్న పలుచోట్ల బోర్లు మంజూరు చేసినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ మాధవికి జెడ్పీటీసీ కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీటీసీ ధారలక్ష్మి, జేఈ స్వర్ణలత, ఐటీఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: మండలంలోని శరభవరం పంచాయతీ శరభవరం, ఎస్.రామన్నపాలెం, కంబలంపాలెం గ్రామాల్లో రూ.20లక్షలతో చేపట్టనున్న రోడ్డు పనులకు ఎంపీపీ కుంజం మురళీ, జెడ్పీటీసీ సభ్యురాలు శిరశం సత్యవేణి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కందుల బాబ్జి, నాయకులు కె.సత్యనారాయణ, జి.మురళీకృష్ణ, కె.లక్ష్మీదేవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల అభివృద్ధి

గంగవరం: కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన సంకల్ప పథకానికి గంగవరం, వై.రామవరం, మారేడుమిల్లి మండలాలు ఎంపికైనట్టు బీజేపీ రంపచోడవరం నియోజకవర్గ కన్వీనర్ కొండలుదొర హర్షం వ్యక్తం చేశారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని మోదీ గిరిజన ప్రాంతాల్లో తాగునీరు, అంగన్‌వాడీ సెంటర్లు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాల కోసం సంకల్ప పథకం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. బుల్లికొండలు, సత్యనారాయణమ్మ, రమేష్ దొర తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

దేవీపట్నం: ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు హెచ్ఎం ముత్యాలరావు ఆధ్వర్యంలో నా మట్టి – నా దేశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మట్టి సేకరించారు,మానవహారం నిర్వహించారు.

రహదారులు జలమయం

వై.రామవరం: మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం భారీ ఎత్తున కుండపోత వర్షం కురిసింది. సుమారు రెండున్నర గంటపాటు ఏకధాటిగా వర్షం కురవడంతో రహదారులు జలమయమయ్యాయి. పొలాల్లో భారీగా వర్షపునీరు చేరింది.

గ్రామ వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు



కొయ్యూరులో ఇంటర్వ్యూలు చేస్తున్న ఎంపీడీవో సీతయ్య, పరిపాలన అధికారి బాలసుబ్రహ్మణ్యం

చింతపల్లి: మండలంలోని ఖాళీగా ఉన్న గ్రామ వలంటరీ పోస్టులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు ఎంపీడీవో ఆశాజ్యోతి తెలిపారు. రెండు పంచాయతీల్లో ఖాళీగా నాలుగు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించగా, ఐదుగురు దరఖాస్తు చేసుకోగా, నలుగురు హాజరైనట్టు చెప్పారు.

కొయ్యూరు: మండలంలోని ఖాళీగా ఉన్న గ్రామ వలంటరీ పోస్టులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు ఎంపీడీవో లాలం సీతయ్య, పరిపాలన అధికారి బాలసుబ్రహ్మణ్యం చెప్పారు.

మండలంలోని యూ.చీడిపాలెం పంచాయతీలో రెండు, బకులూరులో ఒక పోస్టులను ఖాళీ చేసేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో సీతయ్య మాట్లాడుతూ ఇంటర్వ్యూలకు ముగ్గురు హాజరయ్యారని, త్వరలో వారికి నియామక ఉత్తర్వులు అందజేయనున్నట్టు చెప్పారు.

రాజవొమ్మంగి: మండలంలో నూతనంగా ఐదుగురు వలంటీర్లను నియమించినట్లు ఎంపీడీవో యాదగిరీశ్వరరావు తెలిపారు. కింద్ర సచివాలయంలో ముగ్గురు, గడుఒకుర్తి సచివాలయంలో ఇరువురు వలంటీర్లు బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి కొత్తగా నియమించిన వలంటీర్లకు నియామక పత్రాలు అందజేశారు. ఎంపీడీఓ యాదగిరీశ్వరరావు, వైస్ ఎంపీపీ చప్పా చంద్రరాణి, సర్పంచ్‌లు సవిరెల చంద్రుడు, కొంగర మురళీకృష్ణ, ఆగూరి శుభలక్ష్మి, మిరియాల గణలక్ష్మి, ఎంపీటీసీ కనిగిరి గంగదుర్గ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి



రాజవొమ్మంగి పీహెచ్‌సీలో ఆసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశం జరుగుతున్న దృశ్యం

రాజవొమ్మంగి: స్థానిక పీహెచ్‌సీలో లాగరాయి, జడ్డంగి, రాజవొమ్మంగి ఆస్పత్రుల అభివృద్ధి కమిటీ సమావేశం ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీహెచ్‌సీలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రుల అభివృద్ధిపై సమీక్షించారు. వార్డుల్లో మంచాలు, రోగులకు అవసరమైన దుప్పట్లు ఏర్పాటుచేయాలని, బర్త్ వెయింటింగ్ రూమ్‌లలో బాలింతల కోసం వేడినీళ్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఆస్పత్రుల్లో మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. అత్యవసర సమయంలో మందులు, పరికరాల కొనుగోలు కోసం ఆస్పత్రి అభివృద్ధి నిధులను ఉపయోగించేందుకు కమిటీ అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, వైస్ ఎంపీపీ జుర్రా రాజేశ్వరి, సర్పంచ్‌లు గొల్లపూడి రమణి, కొంగర మురళీకృష్ణ, మిరియాల గణలక్ష్మి, వైద్యాధికారులు డాక్టర్ రవీంద్ర, డాక్టర్ సుజి, డాక్టర్ ఉషశ్రీ, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, తహసీల్దార్ సుబ్రహ్మణ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుల నిమజ్జనం



వై.రామవరంలో వినాయక నిమజ్జనంలో గ్రామస్తుల సందడి



గన్నేరుకొయ్యపాడులో గణనాథుని ఊరేగింపు



అడ్డతీగలలో గణనాథుని నిమజ్జనంలో గ్రామస్తులు



రాజవొమ్మంగిలో నిమజ్జనోత్సవంలో స్థానికులు

అడ్డతీగల: తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథులకు నిమజ్జనాలు కార్యక్రమాన్ని అడ్డతీగలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక లక్ష్మీగణపతి ఆలయంలో పూజలందుకున్న భారీ వినాయకుని విగ్రహాన్ని డప్పు వాయిద్యాల నడుమ భక్తులు అడ్డతీగలలో ఊరేగింపు నిర్వహించి మద్దిగడ్డ జలాశయంలో నిమజ్జనం చేశారు.

వై.రామవరం: మండలంలోని యార్లగడ్డ, చితకర్రపాలెం, వై.రామవరం, పి.యర్రగొండ, కొమరవరం తదితర గ్రామాల్లో వినాయకులను ట్రాక్టర్లపై ఊరేగించి, దేవరమడుగులు గ్రామ పెద్దేరువాగులో నిమజ్జం చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంప్రదాయ నృత్యాలు, కోలాటలతో ఆయా గ్రామాలు దద్దరిల్లాయి. పలువురు ప్రముఖులు, యువత, ఆలయ కమిటీలు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని గన్నేరు కొయ్యపాడు, గౌరిదేవిపేట, తోటపల్లి, సీతాపురం తదితర గ్రామాల్లో ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో వినాయకుడిని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ఊరేగింపు చేశారు. గోదావరిలో వినాయకుడిని నిమజ్జనం చేసిన అనంతరం మండపాల వద్ద అన్న సంతర్పన చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో ఏర్పాటుచేసిన గణనాథుని ఊరేగింపులో డప్పు వాయిద్యాలు, బాణాసంచా వెలుగులు, డీజే సౌండ్ సిస్టంతో యువకులు ఆద్యంతం చిందేస్తు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మడేరు నదిలో గణనాథుని నిమజ్జం చేశారు.

టీచర్లను నియమించాలి

గూడెంకొత్తవీధి: అమ్మవారి ధారకొండ ఎంపీపీ పాఠశాలలో టీచర్లను నియమించాలని స్థానికులు డిమాండ్ చేశారు. సమస్యను అధికారులకు తెలియజేసినా స్పందించడం లేదన్నారు. ఉపాధ్యాయులు లేక చిన్నారులు చదువుకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.